669
1967
రిపబ్లిక్ వారి
రక్తసిందూరం
దర్శక, నిర్మాత....సీతారామ్

— తారాగణం —

శోభన్‌బాబు

రామకృష్ణ - బాలయ్య

ప్రభాకరరెడ్డి - రామశర్మ

ప్రసాద్ - త్యాగరాజు

★
★★

రాజశ్రీ

గీతాంజలి - విజయలలిత

పండరీబాయి

సూర్యకళ ....

★

— గెస్టు ఆర్టిస్టులు —

పద్మశ్రీ నాగయ్య — ముక్కామల — అల్లు రామలింగయ్య

బి. యస్. ఆర్ — పిఠాపురం నాగేశ్వరరావు — సీతారామ్

★ రక్త సిందూరం ★

.... కథా సంగ్రహం ....

ఈనాడు ఏ దినపత్రిక తిరగవేసినా ప్రధానంగా కన్పించే విషయం దేశంలో చెలరేగిన హింసాకాండ, క్రమ శిక్షణా రాహిత్యం, వర్గవిద్వేషం -

బాధ్యతాయుత నాయకత్వంలో కోట్లాదిప్రజలు ఏకమై సాధించిన స్వాతంత్ర్యం యీనాడు కుక్కలు చించిన విస్తరి వలె తయారవుతూ వుండడం ఆలోచించే ప్రతి భారతీయునీ ఆందోళనపరచకుండా వుండదు.

నిర్జీవమైన జాతిని సజీవంచేసి చరిత్రలో కనివినిఎరుగని ఒక మహత్కార్యాన్ని సాధించాడు అహింసా విధానం అనుసరించి మహాత్ముడు

యుగాలకు పూర్వం శ్రీకృష్ణుడు కురుక్షేత్రాన్ని రణ రంగంచేయించి అధర్మాన్ని నాశనంచేసి ధర్మాన్నిస్థాపించాడు.

కాకతీయులనాడు ఆంధ్రరాజ్యంలో కొన్ని అరాచక శక్తులు తలయెత్తి ప్రజల శాంతిభద్రతలను భంగపరచినప్పుడు అక్రమానికిగురైన ఒకఅబల పట్టుదలతో ఏవిధంగా దుష్టులను శిక్షింపజేసిందో వివరించేకథే —ఈ

"రక్త సిందూరం".

గౌరికి లోకం తనభర్త, బిడ్డలు, ఇల్లు. ఇల్లే స్వర్గమనుకుని జీవితమొక నవ్వులపంటగా గడిపే తెలుగు గృహిణి ఆమె. కష్టించి రాళ్ళను దున్ని పండించి తన సంసారాన్ని శోభాయమానం చేసుకుని తృప్తితో బ్రతికే ఆదర్శయువగృహస్తు సుగుణదేవయ్య. వీరి నోములపంట సత్యం, శివం, సుందరం అనే ముగ్గురు బిడ్డలు.

కష్టించి భూమిని స్వర్గధామం చేసుకోవాలనుకునే దొకరైతే దొంగిలించి దొరలవుదా మనుకునేదింకొకరు. ఒక బందిపోటు ముఠా నాయకుడు మహదేవయ్య. అతనికి వత్తాసి ఖయూంఖాన్. దేశంలో అరాచకంరెచ్చగొట్టి కర్రిమేపీదక్షిణాదిని తమ అధీనంలోకితెచ్చుకోవాలనే ఢిల్లీ సుల్తానుల బంటుఅతను.

మహదేవయ్య సుగుణదేవయ్య ఇల్లు దోచి, గౌరిని బలాత్కరింప యత్నించాడు. ఆమే, బిడ్డలూ వారించినా వినిపించుకోక సుగుణదేవయ్యనే పొడిచి చంపాడు. విలపించి, విలపించి, తనకు జరిగిన అన్యాయం ఇంకొకరికి మళ్ళీ జరగకూడదని నిశ్చయించుకుంది. త్రిమూర్తులవంటి తన బిడ్డలతో ఆ రాక్షసులను మట్టుపెట్టించాలని ప్రతినబట్టింది.

పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. అమ్మ అంటే విపరీతమైన అభిమానం ముగ్గురికీ. పెద్దవాడు సత్యం పొలం పశువుల విషయం శ్రద్ధవహిస్తే, రెండవవాడు కత్తిసాములో ఆరితేరాడు. చిన్నవాడు సుందరంకు ఎప్పుడూ చదువు రంధి.

గౌరి అన్న లింగయ్య ఇంట్లో దొంగలు పడ్డారన్న వార్తవిని ముగ్గురూ వెళ్ళారు. సత్యం, శివం వాళ్ళని చావ

దన్నారు. సుందరం వాళ్ళని ప్రభుత్వానికి వప్పజెప్పి శిక్షింప చేయాలని వాదించాడు. కాని అన్నలు ఒప్పుకోలేదు. సందట్లో సదేమియా, మేనమామ కూతురు సరస్వతి పెద్దబావ సత్యంతో ఒక చిన్న సరసఘట్టంకూడా ఆడేసింది.

ప్రతాపరుద్రునికి దేశంలో హత్యలూ దొంగతనాలు పెచ్చుపెరిగాయని తెలిసి మంత్రివర్యులను సమావేశపరచి శాంతిభద్రతలు పునఃస్థాపన చేయమని ఆదేశిస్తాడు. ప్రధాని నాగయగన్నమంత్రి సలహాపై మంత్రి యుగంధరుడు అక్ర మానికి కారకులెవరో అన్వేషించడానికి దురంధరుడనే మారు పేరుతో దేశాటనకు బయలుదేరుతాడు.

గారడీచేసే కేతన్న చెడుగుడు పందాలలో తప్పుతీర్పు చెప్పి శివం కోపానికి గురౌతాడు. కేతన్న చెల్లెలు దుర్గ సమ యానికి అడ్డుపడి శివాన్ని ఒక ఆట ఆడిస్తుంది. ఆడపిల్ల నేం చెయ్యాలో తెలియక అయోమయమవుతాడు శివం - అద్దంలో చూచుకుంటూ ఆ అమ్మాయి పాడినపాట వల్లించుకుంటూవుంటే పట్టిన పంతం మరచిపోయారనీ ఆటపాటలతో కాలయాపన చేస్తున్నారనీ గౌరి బాధపడుతుంది శివం ప్రతిన చెల్లిస్తానని వాగ్దానం చేస్తాడు. దురంధరుడు గౌరి యింటికి అతిధిగా వస్తాడు. తల్లి రక్తసిందూరం దిద్దగా శివం హంతకుని అన్వే షణకై బయలుదేరుతాడు. తల్లికి తోడుగా సత్యం యింట వుండగా సుందరం కూడా వుద్యోగం సంపాదించి అధికార బలంతో హంతకుని శిక్షింప చేయాలని పట్టణానికి బయలు దేరుతాడు.

సుందరం బసవ[illegible] ఆదరం సంపాదించి ఖడ్గవీరుడై ఠాణేదారుపదవి సంపాదిస్తాడు. కాని ఉద్యోగంలో చేరగానే

అతనికొక సమస్య ఎదురవుతుంది. తనకుముందు ఠాణేదారుని ఎవరో హత్యచేశారు. దీక్షతో హంతకుడు భుజంగుడని తెలుసుకుని వాడిని బంధించి వాడి అనుచరులకు ఆగ్రహం తెప్పిస్తాడు.

దేవాలయం నుంచి తిరిగి వస్తున్న పద్మను తాగుబోతు పాతఉద్యోగి అయిన వరాహమూర్తి బలాత్కారం చేయబోగా సుందరం ఆమెను రక్షించి ఆమె హృదయాన్ని తస్కరిస్తాడు. ఉత్సవాల సందర్భంలో ఊరికిపెద్దఅయిన ఆమెతండ్రిని కలుసుకుంటాడు. దేశాటనచేస్తున్న దురంధరుడు ఊళ్ళు తిరిగే కేతన్న దుర్గలు సుందరం ఇంట మకాం వేస్తారు. భుజంగుని అనుచరులు దుర్గను ఎత్తుకుపోయి తమ యజమానిని విడిచిపెడ్తేనే ఆమెను వదులుతామంటారు. యుక్తితో దుర్గను తప్పిస్తాడు సుందరం.

సత్రంలో బసచేసిన శివంకు ఖయూంఖాన్ ఆచూకీ తెలుస్తుంది. ఎదుటపడి పోరాడలేని ఆ పిటికిపందను పిల్లికి చిక్కిన ఎలుకపిల్లలా ఆడించి చంపి నీటపారేస్తాడు. మహదేవయ్య ఐశ్వర్యవంతుడయ్యాడని తెల్సుకుని అతన్ని హతమార్చడానికి అన్నదమ్ములతోడు మంచిదని ఇంటికి వెడ్తాడు శివం. సత్యం అతనితో బయలుదేరుతాడు.

సుందరాన్ని కలుసుకుని వివరాలుచెప్పగా తన ప్రేయసి పద్మ తండ్రి మహదేవరాయుడే తమ తండ్రిని చంపిన మహదేవయ్య అంటే విశ్వసించడు. శివం అతనిని దూషిస్తాడు. అన్నదమ్ములలో విభేదాలు రేకెత్తుతాయి.

చివరికి ఏమవుతుంది?
గౌరి ప్రతిన నెరవేరుతుందా?
వివరాలు —తెరమీద చూడండి.

★

★ పాటలు ★

పాట - 1

రచన: సముద్రాల (జూ)　　　　పాడినవారు : సుశీల, డి.వెంకటార్వావ్

సుగుణదేవయ్య : స్వర్గమిదే - ఇలలో...
గౌరి : స్వర్గమిదే - ఇలలో
సుగుణదేవయ్య : స్వర్గమిదే - ఇలలో
సుగుణదేవయ్య : ఆనందమయమూ - మా కాపురమ్ము -
గౌరి : దాంపత్యశోభలు చెలువార నిండుగా
నట్టింట పకపక నవ్వే పాపలుండగా
సుగుణదేవయ్య : వలపించు భార్య - నాల్గన్నులందూ
అలరారు ప్రేమే - సంతోష సీమ ...　　॥స్వర్గమిదే॥
సుగుణాల సుందరీ ఇల్లాలై వుండగా
సొంపారు గృహమున దినమొక పండుగా
గౌరి : నన్నేలు స్వామీ కనుదోయి వీడ
నా జీవితమ్మే రతనాల మేడ ...　　॥స్వర్గమిదే॥

పాట - 2

రచన: శ్రీ శ్రీ　　　　పాడినవారు : సుశీల & కోరస్

దుర్గ : బసవయ్యా - ఓ బసవయ్యా
నీ ఉసఉసలెందుకు బుసబుసలెందుకు పదవయ్యా!
నీ రంకెలు చాలు రగడలు చాలు పోవయ్యా !
అచ్చోసిడిచిన ఆంబోతువలె వచ్చావా -
పిచ్చితనంగా మోరాయిస్తూ రెచ్చావా -
విచ్చలవిడిగా గంతులు వెయ్యక-వచ్చిన దారికి పో పో పోవోయ్!!
ఓహో బసవయ్యా, పదవయ్యా, తగదయ్యా, వినవయ్యా !
పదవయ్యా! బసవయ్యా!!
కోరస్: లబ్ జనక డింబ్ లబ్ జనక డింబ్ - లబ్ జనక డిలబ్
లబ్ జనక డిలబ్
కోరస్ : జిక్ జిక్ జింఝు జిక్ జిక్ జింఝు - జిక్ జిక్ జింఝు జిక్ జిక్ జింఝు

శివమ్: ఏయ్ ఆడకూతురా ఏమిటి నీ పొగరు
గంగిరెద్దులా సింగారించుకు ఎగిరేవా !
హంగులు చూచి రంగవుతానని తలచేవా !
అమ్మాయిగారికి దణ్ణంపెడితే జరీపంచెలు నీకేలేవోయ్
ఓహో బసవయ్యా, పదవయ్యా, తగదయ్యా, వినవయ్యా !
పదవయ్యా! బసవయ్యా !!
లబ్ జనక డిలబ్ లబ్ జనక డిలబ్ - జిక్ జిక్ జింఝ జిక్ జిక్ జింఝ

శివమ్: ఆడదానివని వూరుకున్నాగాని లేకపోతెనా
దుర్గ: చాల్ చాల్లేవోయ్ బుల్లోడా వూరుకో, నువ్వేం చేయగలవు?
శివమ్ ; ఏం చేయగలనూ! అరి నీ ?
చేలోపడ గుడ్డెద్దులలె దూకావా-కాలు తిరగక గోతిలోపల జారేవా!
పోట్లాట మాని బుద్ధిగ వుంటే తవుడు గడ్డీ నీకేలేవోయ్ -

లబ్ జనక డిలబ్ లబ్ జనక డిలబ్ - జిక్ జిక్ జింఝ జిక్ జిక్ జింఝ

బసవయ్యా ...... ఓ బసవయ్యా !!

పాట - 3

రచన: సముద్రాల(జూ) పాడినవారు : సుశీల

ఏమో అనుకున్నా - నీ
వేమో అనుకున్నా -
నీకుకూడా కొంచెం సరసం తెలుసే ఓహోహో !

నీటికి పోయే చిన్నదాన్ని వేటాడగనేలా?
చాటుమాటు దొంగచూపులు మనలో మనకేలా?

అందం చందం ఎప్పుడూ నీదే -
కన్నులు అరమూసి అలా చూసే పనేముంది? ॥ఏమో అనుకున్నా॥

ఎన్నోనాళ్ళుగ మనస్సు విప్పి చెపుదామనివుంది
ఏదో సిగ్గూ గొంతున చేరీ మాటే రానీదూ
పొంగుచు నేడే మది పలుకాడే ..
బావా! నా ప్రియుడా! నువ్వే దైవం! నువ్వే సర్వం !!
॥ఏమో అనుకున్నా॥

పాట : 4

రచన: ఆరుద్ర   పాడినవారు : సుశీల & కోరస్

అల్లి బిల్లి పిల్లల్లారా ఇల్లారండి _ మీరు ఇల్లారండి
అట్లతద్ది కన్నెనోము నోచాలండి నేడే నోచాలండి
అందాల హంసతో అలరించే చిలకతో
చిందేసే నెమలితో తుళ్ళి తుళ్ళి ఆడుదాం -
అందాల హంసతో అలరించే చిలకతో
చిందేసే నెమలితో తుళ్ళి తుళ్ళి ఆడుదాం _
ఊరించే ఊహతో కేరింతాలాడుతూ _
ఊరించే ఊహతో కేరింతాలాడుతూ _
కోరికలే _ కలకాలం _ పండాలీ
ఓహో! పండాలీ !
తొక్కుడు బిళ్ళ దాగుడు మూత_గుడుగుడు గుంజం గుజ్జెనగూళ్ళు
ఆడినవాడు చక్కని మగడు_ఆడకపోతే నంగిరి మగడు _
సీకే_సీకే_సీకే   ॥అల్లి బిల్లి॥
ఉయ్యాలలూగుదాం_సయ్యాటలాడుధాం -
ఒయ్యార మొలకబోసి పాటలెన్నో పాడుదాం -
ఉయ్యాల లూగుదాం_సయ్యాటలాడుదాం -
ఒయ్యార మొలకబోసి పాటలెన్నో పాడుదాం -
విరజాజి తీగలై విరితేనె వాగులై
విరజాజి తీగలై విరితేనె వాగులై ...
పరువాలె_కవ్వించి_నవ్వాలి - ఆ హ హ హ
జాబిలికన్న చల్లనిరాజా - వస్తాడమ్మా_నేడోరేపో -
వచ్చినవాడు వచ్చిననాడు_ఏంచేస్తావో పిల్లా చెప్పు -
నవ్వుతావా_సిగ్గుపడతావా_పులకిస్తావా!
కాదే పెళ్ళాడి పెనవేసుకుంటుందే
ఆ హా హా హో ...   ॥అల్లి బిల్లి॥

పాట - 5

సేకరణ ! సీతారామ్   పాడినవారు: వసంత-సత్యారావు

ఆహుం - ఊహుం - ఆహుం - ఊహుం....
సువ్వి రామచంద్ర సువ్వీ సువ్వీ
సువ్వి కీర్తిసాంద్ర సువ్వీ సువ్వీ

నువ్వీ సీతమ్మ మాకు శుభములిమ్మా సువ్వీ –
ఆహాం....ఊహాం....

సృష్టిలో సీతమ్మా సమర్త కొట్నాలు దంచ
వేడ్కతో పేరంటాండ్రు వేగవచ్చిరీ__సువ్వీ__సువ్వీ__

ఆహాం... ఊహాం__

ఏమిటే ఆ ఓరచూపు కోమలీ
నీకు నాకు కుదిరిందే కోమలీ
ఆఁ—....
చీరలు నీకిత్తు కోమలీ_రవికెలు నీకిత్తు కోమలీ
చంద్రహారం నీకె కోమలీ_రత్నహారం నీకే కోమలీ –
అబ్బబ్బ....
వలపు నిలుపలేనే కోమలి_నీవెంటే వస్తానే కోమలి –
కోమలీ _ కోమలీ _ కోమలీ _ కోమలీ
కోమలీ _ కోమలీ....

పో... పో__

పాట - 6

రచన : సముద్రాలరామానుజాచార్య పాడినవారు: సుశీల

పోబోకుమా ప్రేమ విడబోకుమా
నినుగని వలచినా దరిచేరి పిలచినా
నన్ను వీడిపోవ న్యాయమా... ॥పోబోకుమా॥

అరమరలేకా – మదిలో మాటా
తెలిపిన నేనూ – చులకనైతినా?
మనసెరిగీ — వలపొసగీ —
ఏలుకోర సామీ... ॥పోబోకుమా॥

కమ్మని ఊహల మణిసౌధాల
కాంతిని నీవే మారసుందరా
అందములే విందులుగా_ అందుకోర సామీ ॥పోబోకుమా॥

పాట : 7

రచన: శ్రీ శ్రీ
పాడినవారు : ఘంటసాల, సుశీల

చెలికాడా !

ప్రియురాలా !

చెలికాడా !!

నీలో రేగి నాలో మ్రోగెనులే
మధుర భావాలే _
ప్రణయ గీతాలే
ఆనందాలే పూలై విరిసెనులే
హాయి కలిగెనులే _
ఆశ పెరిగెనులే _
నిన్ను విడువనులే _

తళుకు తళుకుమను
మినుకు మినుకుమను
తారకలే _ నా చెలివే _
వయసు వరువముల
చిలిపి మురిపెముల
కులుకు చెలువముల జవ్వనివే
విందులు చేసెను నీ సొగసే _

ఓ హో హో _
చిందులు వేసెను నా మనసే
ఆ హా హా ....

★

సాంకేతిక నిపుణులు

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు :	—	సీతారామ్
సంగీతం :	—	యస్. రాజేశ్వరరావు
పాటలు :	—	సముద్రాల రాఘవాచార్య, శ్రీ శ్రీ. ఆరుద్ర, సముద్రాల (జూ)
నృత్యం :	—	వెంపటి సత్యం, రాజు_జయరాం
ఛాయ :	—	దత్తు
కళ :	—	ఘోడ్గాంకర్
దుస్తులు :	—	నారాయణమూర్తి, శెల్వరాజ్
కూర్పు :	—	బి., హరినారాయణ
మేకప్ :	—	పీతాంబరం, వీర్రాజు, మాధవరావు, కె. రాము
డైరెక్టర్ ఆఫ్ ఆడియోగ్రఫీ :	—	వి. శివరాం, బి.ఏ., బి.యస్ సి., (వాహిని)
రికార్డిస్టు :	—	కె. హరనాధ్ ,,
పాటల రికార్డింగ్ :	—	కోటీశ్వరరావు (భరణి స్టూడియో)
ప్రాసెసింగ్ :	—	విజయా లెబొరేటరీ; పి. యం. విజయరాఘవులు
స్టిల్స్ :	—	పి. సి. యం. ఈశ్వరబాబు
పబ్లిసిటీ :	—	స్టూడియో టి. వి. యస్. శర్మ
న్యూస్‌పేపర్ పబ్లిసిటీ :	—	మౌళీస్ అడ్వర్‌టైజింగ్
స్టూడియో :	—	వాహిని

★

నిర్మాత, దర్శకుడు : సీతారామ్